5న వికాస కార్యాలయంలో జాబ్ మేళా

ప్రజాశక్తి-కాకినాడ

వికాస కార్యాలయంలో ఈ నెల 5న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు వికాస పీడీ కె.లచ్చారావు తెలిపారు. ఈ జాబ్ మేళాలో సేల్స్ ఎగ్జిక్యూటివ్, టెక్నీషియన్స్, డ్రైవర్స్, ఫైనాన్షియల్ అడ్వయిజర్, సర్వే డిపార్ట్మెంట్, టెలికాలర్స్, టీమ్ మెంబర్స్, టెక్నీషియన్స్, ట్రైనీ (ప్రొడక్షన్) ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని తెలిపారు. స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ద్వారా శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు కల్పిస్తారని తెలిపారు. ఎస్ఎస్సి, ఇంటర్, ఐటిఐ, డిప్లొమో, డిగ్రీ, బి.టెక్ ఉత్తీర్ణులైన 30 ఏళ్ల లోపు అభ్యర్థులు అర్హులన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 05వ తేదీకలెక్టరేట్ ప్రాంగణంలో గల వికాస కార్యాలయం వద్ద ఉదయం 9 గంటలకు సర్టిఫికెట్స్ జెరాక్సతో హాజరవ్వాలన్నారు. వివరాలకు 7799376333లో సంప్రదించాలన్నారు.

పిఠాపురం పీఠం ఎవరిదో..?

- టికెట్ ఖరారు చేసిన వైసిపి
- టిడిపి, జనసేనలో తేలని పొత్తు
- టిడిపి నాన్ లోకల్ ప్రచారం
- భగ్గుమంటున్న జనసైనికులు

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

అసెంబ్లీ ఎన్నికల్లో విలక్షణ తీర్పుకి పెట్టింది పేరు పిఠాపురం నియోజకవర్గం. ప్రతి ఎన్నికల్లోనూ ఇక్కడ ఓటర్ల తీర్పు విభిన్నంగానే ఉంటుందనే ప్రచారం ఉంది. ఏప్రిల్లో సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈసారి పిఠాపురం ఓటర్లు ఎవరికి పట్టం కట్టబెడతారనే అంశం ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది. ప్రధానంగా సిట్టింగ్ ఎంఎల్ఎ పెండెం దొరబాబును మారుస్తూ కాకినాడ ఎంపీ వంగా గీతకు వైసిపి అధిష్టానం ఇన్ఛార్జిగా నియమించింది. ఆమెకు దాదాపు టికెట్ ఖరారైనట్టే. దొరబాబు మాత్రం చివరి వరకు టిక్కెట్ కోసం వేచి ఉండే ధోరణిలో ఉన్నారు. అధిష్టానం తనను గుర్తించి ఈసారి ఎన్నికలకు కూడా సీటు తనకే ఇస్తుందనే నమ్మకంతో ముందుకు వెళుతున్నారు. దీనిలో భాగంగానే ముఖ్య నేతలతో సమావేశమై సమాలోచనలు చేశారు. ఇటీవల తన పుట్టినరోజు సందర్భంగా బల ప్రదర్శనకు కూడా దిగారు. పలువురు సర్పంచులు, ఎంపిటిసిలు, ఇతర ప్రజా ప్రతినిధులు తన వెంటే ఉన్నారని అధిష్టానానికి చెప్పే ప్రయత్నం చేశారు. దొరబాబుకి కాదని ఇంకొకరికి టికెట్ కేటాయిస్తే రాబోయే ఎన్నికల్లో తాము సహకరించేది లేదంటూ కొందరు నాయకులు బహిరంగంగానే ప్రకటించారు. మరికొందరు ఆమెకు మద్దతు ఇస్తూ ఎంపీ గీత క్యాంపు కార్యాలయానికి క్యూ కడుతున్నారు. ఈ నేపథ్యంలో ఇన్ఛార్జి వంగా గీత అడపాదడపా నియోజకవర్గంలో జరుగుతున్న కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటున్నారు. అయితే ఎక్కడా కూడా ఇన్చార్జిగా చెప్పుకోకుండా కేవలం ఎంపీగా మాత్రమే ఆమె కార్యక్రమాలకు హాజరవుతున్నారు. అధిష్టానం పూర్తిస్థాయిలో టిక్కెట్ ఖరారు చేయడంతో పాటు దొరబాబు అన్ని విధాలా సహకరిస్తేనే సానుకూలత లభిస్తుందని ఆమె భావిస్తున్నారు. దీంతో దొరబాబు సహాయ సహకారాల కోసం ఆశిస్తున్నారు. ఇదే విషయాన్ని ఆమె అధిష్టానం వద్ద ప్రస్తావించగా ఇటీవల దొరబాబుకి సిఎంఒ కార్యాలయం నుంచి పిలుపు వచ్చింది. అక్కడ కొన్ని అంశాలపై చర్చ జరిగింది. ఎంపీ వంగా గీతకు సహకరించాలని, అవసరమైతే కాకినాడ ఎంపీ స్థానానికి పోటీ చేయాలని అధిష్టానం చెప్పినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో దొరబాబు సమాలోచనలో పడ్డారు. మరోవైపు తన అల్లుడి ద్వారా జనసేన అధినేత పవన్ కల్యాణ్కు చేరువ కావాలని దొరబాబు భావిస్తున్నట్లు ప్రచారం జరిగింది. దీనిలో భాగంగానే కాకి నాడ రూరల్ నియోజకవర్గం నుంచి పోటీ చేయాలని భావిస్తు న్నట్లుగా కూడా చెప్పు కున్నారు. తాను వైసిపిలోనే కొ న సా గు తా న ని ఇతర పార్టీల వైపు చూడబోనని ఇటీవల దొరబాబు స్పష్టం చేయడంతో జనసేనలోకి వెళు తున్నట్లుగా సాగిన ప్రచారానికి తెరపడింది. దీంతో వంగా గీత అధికార పార్టీ నుంచే బరిలో ఉంటారని స్పష్టమయింది.



లోకల్, నాన్ లోకల్ వార్

టిడిపి, జనసేన పొత్తుకి అంగీకరించినప్పటికీ పిఠాపురం నియోజకవర్గంలో మాత్రం ఆ పార్టీల మధ్య విభేదాలు తార స్థాయికి చేరాయి. అధినేతలు ఇద్దరూ ఏకతాటిపై వెళుతున్నప్పటికీ ఇక్కడ మాత్రం భిన్న పరిస్థితులు నెలకొన్నాయి. మాజీ ఎంఎల్ఎ ఎస్విఎస్ఎన్.వర్మ ఆది నుంచి నియోజకవర్గ ప్రజలకు చేరువగా ఉన్నారు. కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా ఆదుకుంటున్నారు. మీ వెంటే వర్మ అంటూ చెప్పుకొస్తున్నారు. ఈ నియోజకవర్గంలో కాపు సామాజికవర్గ ఓటర్లు మెజారిటీ సంఖ్యలో ఉండడంతో జనసేన ఇక్కడ సీటును ఆశిస్తోంది. తొలుత పవన్ కల్యాణ్ పిఠాపురం నుంచే పోటీ చేస్తారని ప్రచారం జరిగింది. వారాహి యాత్ర తర్వాత పవన్ తనకు అత్యంత సన్నిహితుడైన కడియం ప్రాంతానికి చెందిన టీ టైం అధినేత తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ను ఇన్ఛార్జిగా నియమించారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో జనసేనకు సానుకూలంగా ఉన్న తొలి ప్రాంతం పిఠాపురం అనే ప్రచారం ఉండడంతో ఉదయ్ శ్రీనివాస్ తనదైన శైలిలో జన సైనికులను కలుపుకుని ముందుకు వెళుతున్నారు. కచ్చితంగా ఇక్కడ జనసేన జెండా ఎగురుతుందనే నమ్మకంతో కార్యక్రమాలలో చురుకైన పాత్ర వహిస్తున్నారు. టిక్కెట్ తనకే దక్కుతుందని అభిప్రాయంతో ముందుకు వెళుతున్నారు. ఇదే సందర్భంలో ఇటీవల ముద్రగడ పద్మనాభం కుటుంబం జనసేనలోకి చేరుతుందనే ప్రచారం ఊపందుకుంది. ఆయన జనసేనలో చేరితే ప్రత్తిపాడు సీటుని ఆయన కుమారుడు ముద్రగడ గిరికి కేటా యిస్తారని, పిఠాపురం నుంచి పద్మనాభం పోటీ చేస్తారని ప్రచారం జరగడంతో నియోజకవర్గంలో చర్చ నీయాంశంగా మారింది. త్వరలోనే పవన్ కళ్యాణ్ ముద్రగడ ఇంటికి భారీ ర్యాలీతో వెళ్లి పార్టీలోకి ఆహ్వానిస్తారని జనసైనికులు చెప్పుకొస్తున్నారు. ఇదిలా ఉండగా జనసేన, టిడిపి మధ్య ప్రస్తుతం లోకల్, నాన్ లోకల్ వార్ నడుస్తోంది. ఇటీవల పిఠాపురం మండలం చిత్రాడలో జరిగిన జయహో బిసి సభలో మాజీ మంత్రి, టీడీపీ సీనియర్ నేత అయ్యన్నపాత్రుడు పాల్గొని పొరుగూరు వారిని తరిమి కొట్టి లోకల్ నాయకునికి అవకాశం ఇవ్వాలంటూ సంచలన వాఖ్యలు చేశారు. దీంతో జనసేన శ్రేణులు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. జనసేన ఇన్చార్జ్ ఉదయ్ శ్రీనివాసు కడియం వాసి కావడంతో కావాలనే వర్మ ఈ ప్రచారాన్ని తెరమీదకు తీసుకొచ్చారంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వర్మ వర్గం కూడా జనసైనికులతో మాటల యుద్దానికి దిగుతోంది. మొత్తంగా ఇక్కడ టిడిపికి సీటు కేటాయిస్తే జనసేన కార్యకర్తలు, ఒకవేళ జనసేనకు సీటు కేటాయిస్తే వర్మ వర్గం సహకరించుకునే పరిస్థితి ప్రస్తుతానికి లేదు.

ఎన్నికల విధులు సక్రమంగా నిర్వహించాలి

ప్రజాశక్తి-కాకినాడ

అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ కృతికా శుక్లా

ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా అధికారులు సక్రమంగా విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి డాక్టర్ కృతికాశుక్లా ఆదేశించారు. శుక్రవారం అమరావతి నుంచి రాష్ట్ర ఎన్నికల కమిషన్ సిఇఒ ముఖేష్ కుమార్ మీనా ఎన్నికల సన్నద్ధత, ఎలక్టోరల్ రోల్పై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టరేట్ నుంచి కలెక్టర్ కృతికా శుక్లా, ఇన్ఛార్జి డిఆర్ఒ కె.శ్రీరమణి, ఆయా నియోజకవర్గాల ఇఆర్ఒలతో కలిసి హాజరయ్యారు. ఫాం 6, 7, 8 దరఖాస్తుల పరిష్కారం, తుది ఓటర్ల జాబితాలోని సమస్యలు, మార్పులు చేర్పులు, 18, 19 వయసు గల ఓటర్ల వివరాలు, పోలింగ్ కేంద్రాల్లో కనీస సౌకర్యాలు, ఎన్నికల సిబ్బందికి శిక్షణ, పోలింగ్ కేంద్రాలు, ఇవిఎంలు, వివి.పాడ్స్ స్టోరేజ్ ప్రణాళిక, కౌంటింగ్ కేంద్రాలు వంటి అంశాలపై సిఇఒ కలెక్టర్లతో చర్చించారు. అనంతరం కలెక్టర్ కృతికా శుక్లా అధికారులతో మాట్లాడుతూ సాధారణ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తతతో ఉండడంతో పాటు ఎన్నికల కమిషన్ నిబంధన సక్రమంగా అమలు చేయాలన్నారు. గత నెల 22న తుది ఓటరు జాబితా ముద్రించినట్లు చెప్పారు. జిల్లాలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి 1,637 పోలింగ్ కేంద్రాల్లో 15,99, 613 ఓటర్లు ఉన్నారని చెప్పారు. ఓటు నమోదు నిరంతరం కొనసాగే ప్రక్రియ అని, మార్పులు చేర్పులకు నామినేషన్ చివరి తేదీ వరకు అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన కనీస సౌకర్యాలన్నీ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో కాకినాడ కమిషనర్ జె.వెంకటరావు, కుడా విసి పి.కృష్ణమూర్తి, కెఎస్ఇజెడ్ ఎస్డిసి కెవి.రామలక్ష్మి, పెద్దాపురం ఆర్డిఒ జె.సీతారామరావు, బిసి కార్పొరేషన్ ఇడి అద్దంకి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-కాకినాడ

బాధ్యతలు స్వీకరిస్తున్న కాకినాడ కమిషనర్

కాకినాడ నగరపాలక సంస్థ నూతన కమిషనర్గా జె.వెంకటరావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుత కమిషనర్ సిహెచ్.నాగనరసింహారావు నుంచి బాధ్యతలు తీసుకుని విధుల్లో చేరారు. పార్వతిపురం జిల్లా డిఆర్ఒగా పని చేస్తున్న ఆయన బదిలీపై ఇక్కడకు వచ్చారు. వివిధ విభాగాధిపతులు ఆయనను కలిసి పుష్పగుచ్చాలు అందజేసి అభినందనలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనతోపాటు, నాణ్యమైన సేవలు అందించడమే ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. కమిషనర్ కలిసిన వారిలో ఎస్ఇ సత్యకుమారి, కార్యదర్శి ఎం.ఏసుబాబు, డిప్యూటీ కమిషనర్ కోన శ్రీనివాస్, మేనేజర్ కర్రి సత్యనారాయణ, స్మార్ట్సిటీ ఎస్ఇ వెంకటరావు, ఎంహెచ్ఒ డాక్టర్ పృథ్వీచరణ్, తదితరులు ఉన్నారు.

3వ రోజుకు జిజిహెచ్ వర్కర్స్ ఆందోళన

ప్రజాశక్తి-కాకినాడ

ఆందోళన చేస్తున్న జిజిహెచ్ కార్మికులు

తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి కాంట్రాక్ట్ శానిటేషన్ వర్కర్స్ సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన ఆందోళన 3వ రోజైన శుక్రవారం కొనసాగింది. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షుడు సిహెచ్.విజయ్ కుమార్ మాట్లాడుతూ పేదలకు సేవలు అందించడంలో జిజిహెచ్ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. తాము సమ్మె చేస్తే ప్రజలకు, చాలా ఇబ్బందులు కలుగుతాయన్నారు. అందువల్ల చాలా ఓపిగ్గా తమ సమస్యలను అధికారులకు, కాంట్రాక్టు సంస్థ వారికి విన్నవిస్తూ వచ్చామన్నారు. సమ్మె చేసే పరిస్థితి రాకుండా సమస్యలు పరిష్కరించాలని కోరారు. యూనియన్ సభ్యురాలు జి.మంగ మాట్లాడుతూ తమకు వచ్చే జీతం కుటుంబ ఖర్చులకు ఏమాత్రం సరిపోవడం లేదన్నారు. సిఐటియు నగర అధ్యక్షుడు పలివెల వీరబాబు, జిల్లా కోశాధికారి మలక వెంకట రమణ, యూనియన్ నాయకులు వెంకటలక్ష్మి, సూర్య నందీశ్వరుడు, ఎస్.వాసు, పుష్ప, తలుపులమ్మ, భాగ్యలక్ష్మి, బి.శ్రీకాంత్, ఎం.ఏసు, ఎం.రవి, వసంత్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

టికెట్కు దరఖాస్తు చేస్తున్న ఉమ్మిడి వెంకట్రావు

కాంగ్రెస్ పార్టీ సీటుకు ఉమ్మిడి దరఖాస్తు

ప్రజాశక్తి-ఏలేశ్వరం

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రతిపాడు నియోజకవర్గ నుంచి కాంగ్రెస్ పార్టీ సీటుకు కిసాన్ సెల్ రాష్ట్ర కో ఆర్డినేటర్ ఉమ్మిడి వెంకట్రావు ఆ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో దరఖాస్తు చేశారు. ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ విభజన హామీల అమలుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆధ్వర్యంలో విభజన హామీల అమలుకు పోరాడుతామన్నారు. తనకు మాజీ కేంద్ర మంత్రి ఎంఎం.పళ్లంరాజు, డిసిసి అధ్యక్షుడు చిలుకోటి పాండురంగారావు, కాకినాడ పార్లమెంటరీ అధ్యక్షుడు మల్లిపూడి శ్రీరామ్మూర్తి ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీ ప్రతిపాడు నియోజకవర్గ టికెట్ వస్తుందని దీమా వ్యక్తం చేశారు.

టిడిపిలో పలువురు నాయకుల చేరిక

ప్రజాశక్తి-ఏలేశ్వరం

ఏలేశ్వరం వైస్ ఎంపిపి చిక్కాల రాజేశ్వరి, పిఎసిఎస్ అధ్యక్షుడు సిహెచ్ లక్ష్మణరావుతో పాటు పలువురు వైసిపి కార్యకర్తలు టిడిపిలో చేరారు. వీరికి ప్రత్తిపాడు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ వరుపుల సత్యప్రభ, టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి యనమల కృష్ణుడు, రాష్ట్ర కార్యదర్శి విఎస్ఎన్.రాజేష్, ఎంపిపి గొల్లపల్లి బుజ్జి పార్టీ కండువాలు కప్పి టిడిపిలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ సిఎం వైఎస్.జగన్ ఒంటెత్తు పోకడ నచ్చకే పార్టీని వీడామన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి, జనసేన కూటమి విజయానికి సాయి శక్తుల కషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు సఖిరెడ్డి విజయబాబు, బద్ది రామారావు, బొద్దిరెడ్డి గోపి, మూది నారాయణస్వామి, సూతి బూరయ్య, వైభోగుల సుబ్బారావు యాదవ్, నూకతాటి ఈశ్వరుడు, బేల్లాని శ్రీను, బస ప్రసాద్ తదితరులు ఉన్నారు.

ఆదిత్యలో అంతర్జాతీయ సదస్సు

ప్రజాశక్తి-గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో మొదటి రోజు అంతర్జాతీయ సదస్సు విజయవంతంగా పూర్తయ్యింది. ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జ్యోతిప్రజ్వలనతో ప్రారంభమైన మొదటి రోజు కార్యక్రమంలో జెఎన్టియుకె సిఎస్ఇ విభాగంలో ప్రొఫెసర్ డాక్టర్ ఎంహెచ్ఎం కృష్ణ ప్రసాద్ ముఖ్య ఉపన్యాసకులుగా వ్యవహరించారు. మల్టీ మోడల్ డేటా ఎనాలసిస్ అనే అంశంపై విశ్లేషణాత్మక ఉపన్యాసం చేశారు. మధ్యాహ్నం ఎన్ఐటి పుదుచ్చేరి సిఎస్ఇ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ బి.సురేంద్రన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అంశంపై వివరణాత్మకమైన విశ్లేషణ ఇచ్చారు. వివిధ పరిశోధనలకు చెందిన రీసెర్చ్ పేపర్స్ ఈ సదస్సులో ప్రదర్శించారు. మొదటి రోజు ముగింపు కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.శ్రీనివాస రెడ్డి, ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డోలా సంజయ్, ఆదిత్య కాలేజీ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆదిరెడ్డి రమేష్, డీన్లు డాక్టర్ ఎస్.రమాశ్రీ, డాక్టర్ కె.వి.రామచంద్రమూర్తి, విభాగాధిపతి డాక్టర్ ఎ.వానతి, కో ఆర్డినేటర్ డాక్టర్ వి.రవి కిషోర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు 34 ఎకరాల భూమి పంపిణీ

ప్రజాశక్తి - తాళ్లరేవు

చొల్లంగి గ్రామంలోని సర్వే నెంబర్ 231 నుంచి 235 వరకు గల ఐదు సొసైటీలకు చెందిన భూమిని 55 మంది లబ్ధిదారులకు ఎంఎల్ఎ పొన్నాడ సతీష్ కుమార్ శుక్రవారం అందజేశారు. తాళ్లరేవు తహశీల్దారు కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దారు సూరిబాబు అధ్యక్షతన జరిగిన సభలో ఎంఎల్ఎ మాట్లాడారు. గత 30 ఏళ్లుగా ఐదు సొసైటీలకు చెందిన లబ్ధిదారులు భూముల కోసం అనేక పోరాటాలు చేసినా ఏ ప్రభుత్వం వీరి గోడు పట్టించుకోలేదని, ముఖ్యమంత్రి వై.యస్. జగన్మోహన్ రెడ్డి తీసుకొచ్చిన భూ సంస్కరణల్లో భాగంగా నేడు లబ్ధిదారులకు భూములు అప్పగించగలిగామని తెలిపారు. 1993లో చొల్లంగిలోని ఐదు సొసైటీలకు చెందిన లబ్ధిదారులకు సుమారు 64 ఎకరాలు వ్యవసాయ భూమి ప్రభుత్వం ఇవ్వగా, ఆ భూములను లబ్ధిదారులు సాగు చేయకపోవడంతో 50 శాతం భూమిని ప్రభుత్వ అవసరాలను తీసుకుందన్నారు. మిగిలిన 50 శాతం భూమిని లబ్ధిదారులకు అప్పగించడానికి విశ్వ ప్రయత్నాలు చేసినట్టు ఎంఎల్ఎ గుర్తు చేశారు. ఈ సందర్భంగా తాళ్ళరేవు తహశీల్దారు ఎస్.పోతురాజు, రెవెన్యూ సిబ్బందితో పాటు, చొల్లంగి నాయకులు బూరెల వెంకటరాజు, మైదు హరిబాబు, మాసా శ్రీనివాసు, మైదు సత్యారావు కృషిని ఎంఎల్ఎ అభినందించారు. ఈ సందర్భంగా 55 మందికి లబ్ధిదారులకు 30 ఎకరాలు, గుల్ల చొల్లంగి కోపరేటివ్ సొసైటీకి 4 ఎకరాలు మొత్తంగా 34 ఎకరాలు రెవెన్యూ పట్టాల రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ సతీష్ కుమార్ను లబ్ధిదారులు ఘనంగా సత్కరించారు. ఎంపిపి రాయుడు సునీత, జెడ్పిటిసి సామ్యూల్ సాగర్, కాదా గోవింద్ కుమార్, రాయుడు గంగాధర్, కాశీ లక్ష్మణస్వామి, కొపనాతి నాగరాజు, మాస శ్రీను, మాజీ వైస్ ఎంపీపీ కనకాల చినబాబు, వార సూర్యకుమారి లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్ష వాయిదా దుర్మార్గం

ప్రజాశక్తి-కాకినాడ

సిఎం సభ కోసం ఇంటర్ పరీక్షను వాయిదా వేయడం దుర్మార్గమని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పి.వరహాలు, ఎం.గంగా సూరిబాబు విమర్శించారు. మరో నెల రోజుల్లో ఇంటర్మీడియట్ విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు జరగబోతున్నాయన్నారు. ఇప్పటికే ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలు దగ్గరలో ఉన్నాయన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో విద్యార్థులు చదువుపై ఎక్కువ శ్రద్ధ పెట్టి చదవాల్సిన టైమ్లో శుక్రవారం దేశంలో ఎక్కడా లేనివిధంగా ఎన్నికల ప్రచారం కోసం జరిగే రాష్ట్ర ముఖ్యమంత్రి సభకు బస్సులు తరలించాలనే ఉద్దేశంతో పబ్లిక్ పరీక్షను వాయిదా వేయడం దుర్మార్గమన్నారు. ప్రకృతి వైపరీత్యాలు వంటి సంభవించినప్పుడు తీసుకునే చర్యలను నేడు అటువంటి విపత్తుగా అధికారులు భావించారో ఏంటో అర్థంకాని పరిస్థితి అన్నారు. సభకు ప్రజలు తరలించడం కోసం పబ్లిక్ పరీక్షలను రాష్ట్రవ్యాప్తంగా జరిగేటువంటి వాటిని వాయిదా వేయడం వల్ల విద్యార్థులు ఆందోళనకు గురికావాల్సి వస్తుందని ఇప్పటికే ప్రణాళికాబద్ధంగా చదువుతున్న విద్యార్థులను గందరగోళానికి గురి చేసే పరిస్థితి నేటి పాలకులు అధికారులు చేస్తున్నారని తక్షణమే ఇటువంటి చర్యలను మానుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే సిఎం సభ పేరు చెప్పి జిల్లాలో పర్యటన సందర్భంగా రెండు నుండి మూడు రోజులు సెలవు ఇప్పించారని, ఇప్పుడు మళ్లీ ఈ సభ కోసం మళ్లీ పరీక్షలు వాయిదా వేసి సెలవు ఇవ్వడం దుర్మార్గమన్నారు.

కార్టూ'నిజం'



ఘనంగా చిత్తడి నేలల దినోత్సవం

ప్రజాశక్తి- తాళ్లరేవు, కాకినాడ

ప్రకతి విపత్తుల నుంచి మానవాళిని కాపాడటానికి చిత్తడి నేలలను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా అటవీ శాఖ ఉప అధికారి టి.అనూష పిలుపునిచ్చారు. ప్రపంచ చిత్తడి నేలల దినోత్సవం సందర్భంగా శుక్రవారం తాళ్లరేవు మండలం చొల్లంగిలోని కోరంగి పర్యాటక కేంద్రంలో అటవీశాఖ ఆధ్వర్యంలో చిత్తడి నేలల సంరక్షణపై అవగాహన కల్పించారు. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు చిత్తడి నేలల పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ అధికారి ఎస్ఎస్ఆర్.వర ప్రసాదరావు, ఫారెస్ట్ సెక్షన్ అధికారులు ఎం.నాగార్జున, ఎంజివి.ప్రసాద్, బీట్ అధికారులు పి.సంధ్యారాణి, జి.గోపి, నాగేంద్ర కుమార్, కె.మహేష్, కె.ధనుంజయ్ రావు పాల్గొన్నారు.

కాకినాడలోని ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థులు కోరింగ అభయారణ్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నట్టు ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఇవిఎల్.నాయుడు తెలిపారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు తేజేశ్వరరావు, దివాకర రావు పాల్గొన్నారు. వీరిని విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణారెడ్డి, డైరెక్టర్ డాక్టర్ నాయుడు, కళాశాల వైస్ ప్రిన్సిపల్ సత్యనారాయణ, క్యాంపస్ ఇన్చార్జి మూర్తి అభినందించారు.

ఎంఎస్ఎన్ క్యాంపస్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

కాకినాడ రూరల్లోని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఎంఎస్ఎన్ క్యాంపస్ విద్యార్థినులు ఉత్తమ ప్రతిభ కనబరిచారని ప్రిన్సిపల్ ఆచార్య ఎస్.ప్రశాంతిశ్రీ తెలిపారు. వర్సిటీ 13, 14, 15వ స్నాతకోత్సవంలో ఎంఎ ఇంగ్లీష్ విద్యార్థిని గుబ్బల నళిని బెస్ట్ అవుట్ గోయింగ్ స్టూడెంట్ విభాగంలో గోల్డ్ మెడల్, జన్నవరపు దైవకటాక్షం మెమోరియల్ అవార్డు ఫర్ సోషల్ సైన్సెస్ అండ్ హ్యూమానిటీస్ విభాగంలో రూ.5700 నగదు బహుమతిని పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విద్యార్థిని నేదూరి లూయిస్ 2021వ సంవత్సరానికిగాను చైర్మన్ జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్, విసి ఆచార్య కె.పద్మరాజు, రిజిస్ట్రార్ ఆచార్య జి. సుధాకర్ ద్వారా ఈ అవార్డులను అందుకున్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను వీరిని ఇంగ్లీషు విభాగాధిపతి ఎం.పోచయ్య, డాక్టర్ కె.జోసెఫ్ స్టీఫెన్, డాక్టర్ ఎం.నానిబాబు, డాక్టర్ కె.హరిబాబు, డాక్టర్ ఎం.గోపి, డాక్టర్ పి.హేమలత, రాధా మాధవి, డాక్టర్ కె.స్వామీజీ అభినందిచారు.


కార్పొరేషన్ల డైరెక్టర్లు లింగం రవి, జంగా గగారిన్లను సత్కరిస్తున్న సంస్థ సభ్యులు

కార్పొరేషన్స్ డైరెక్టర్లకు ఘన సన్మానం

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా చూస్తున్న నాయకులకు మంచి చేయాలని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తలపెట్టారని విలియమ్స్ విద్యాసంస్థల కరస్పాండెంట్, వైసిపి క్రిస్టియన్ మైనారిటీ విభాగాల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్టీఫెన్ ఆనంద్ పేర్కొన్నారు. కాపు కార్పొరేషన్ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ డైరెక్టర్ లింగం రవి, ఎస్సి మాల కార్పొరేషన్ డైరెక్టర్ జంగా గగారిన్లను స్థానిక రాయుడుపాలెం క్రిస్టియన్ ట్రైనింగ్ సెంటర్లో వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి తరపున నిరంతరం ప్రజల్లో ఉంటూ పార్టీ సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా కష్టపడి పనిచేస్తున్న వారిని గుర్తించి నాయకత్వ బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, కష్టపడే కార్యకర్తలను గుర్తించి అధిష్టానం దష్టికి తీసుకు వెళ్లి ప్రోత్సహిస్తున్న మాజీ మంత్రి రూరల్ ఎంఎల్ఎ కురసాల కన్నబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం రవి, గగారిన్ మాట్లాడుతూ డైరెక్టర్స్గా తమ బాధ్యతలు మరింత పెరిగాయని చెప్పారు. విలియమ్స్ విద్యాసంస్థల కరస్పాండెంట్ ప్రశాంతి స్టీఫెన్ ఆనంద్, వైసిపి నాయకులు రాయుడు నాగేశ్వరరావు, కొత్తపల్లి గిరీష్, ప్రసాద్, మోకా కృష్ణంరాజు, తిరగటి లక్ష్మి, ధర్మారావు, విలియమ్స్ విద్యాసంస్థల పాస్టర్ ఆగస్టిన్, పాస్టర్ సమర్పణ రావు, విద్యాసంస్థల విద్యార్థులు పాల్గొన్నారు.

500 మందికి వైద్య సేవలు

ప్రజాశక్తి- యు.కొత్తపల్లి

ఎండపల్లిలో శుక్రవారం డాక్టర్ పిల్ల శ్రీధర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని జనసేన పిఠాపురం నియోజకవర్గ ఇన్ఛార్జి తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సుమారు 500 మంది రోగులు ఉపయోగించుకున్నారని విష్ణు హాస్పిటల్ అధినేత డాక్టర్ పిల్లా శ్రీధర్ తెలిపారు.

అయోధ్యకు స్పెషల్ బస్

ప్రజాశక్తి-కాకినాడ

కాకినాడ ఆర్టిసి డిపో నుంచి కాశీ, అయోధ్య యాత్రా స్పెషల్ బస్ ఏర్పాటు చేశామని డిపో మేనేజర్ ఎంవియు మనోహర్ తెలిపారు. పది రోజుల యాత్రలో భాగంగా 14 క్షేత్ర దర్శనాలు ఉంటాయన్నారు. ప్రయాణ సమయంలో టిఫిన్, భోజనం, రాత్రి అల్పాహారం అందిస్తామని, తెలిపారు. మొత్తం 14 క్షేత్రాలకు మనిషికి రూ.10,500 నిర్ణయించామన్నారు. సమాచారం కోసం 9959225543, రిజర్వేషన్ కోసం 9959225564కు సంప్రదించాలని అన్నారు.

గ్రూప్స్ పరీక్షలపై 4న అవగాహన

ప్రజాశక్తి-గండేపల్లి, పెద్దాపురం

కాకినాడ అంబేద్కర్ భవన్లో గ్రూప్స్, డివైఇఒ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు ఈ నెల 4న నిర్వహిస్తున్న ఉచిత అవగాహన సదస్సును వినియోగించుకోవాలని యుటిఎఫ్ మండల అధ్యక్షుడు ఎం.సుభాష్, ప్రధాన కార్యదర్శి డి.రాజాబాబు తెలిపారు. పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ అభ్యర్థులు ఈనెల 4న ఆదివారం సాయంత్రం 4 గంటల నుంచి 7 గంటలకు కాకినాడ అంబేద్కర్ భవన్కు రావాలన్నారు. సదస్సు అనంతరం భారత సమాజం, ఆంధ్రుల చరిత్ర, ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ సబ్జెక్టులకు సంబంధించిన మెటీరియల్ కూడా ఉచితంగా అందిస్తామన్నారు. సదస్సును అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని యుటిఎఫ్ పెద్దాపురం మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సిహెచ్ కరుణాకర్, బి.జాన్ కెనడీ ఒక ప్రకటనలో తెలిపారు.

నేరాలు ఘోరాలు

చోరీ కేసులో సంవత్సరం జైలు

ప్రజాశక్తి-యు.కొత్తపల్లి

దొంగతనం కేసులో ఒక వ్యక్తికి కోర్టు సంవత్సరం జైలు శిక్ష విధించినట్లు కొత్తపల్లి ఎస్‌ఐ స్వామి నాయుడు శుక్రవారం తెలిపారు. శ్రీరాంపురంలో గతంలో దుర్గమ్మ ఆలయంలో ఆభరణాల చోరీ కేసులో అప్పటి ఎస్‌ఐ రామలింగేశ్వర రావు విచారణ చేపట్టి ముద్దాయి రవి ప్రసాద్‌ను అరెస్టు చేసినట్లు చెప్పారు. ఈ కేసులో నేరం రుజువు కావడంతో పిఠాపురం కోర్టు మెజిస్ట్రేట్ ఎ.సుధారాణి రవికి ఒక సంవత్సరం పాటు జైలు శిక్ష విధించినట్లు ఎస్‌ఐ తెలిపారు.

జెసి ప్రవీణ్ ఆదిత్యకు అభినందన

ప్రజాశక్తి-కాకినాడ

జాయింట్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ప్రవీణ్ ఆదిత్యకు కాకినాడ పౌర సంక్షేమ సంఘం అభినందనలు తెలిపింది. ప్రవీణ్ గతంలో రంపచోడవరం ఐటిడిఎ అధికారిగా పోలవరం ప్రాజెక్ట్ అధికారిగా సమర్ధవంతమైన అధికారిగా పని చేశారని, ఆయన జిల్లకు జాయింట్ కలెక్టర్‌గా రావడం అభినందనీయమన్నారు. పలు సమస్యలపై ఆయనకు పౌరసంఘం కన్వీనర్ దూసర్లపూడి రమణరాజు వినతిపత్రం అందించారు.

బాధ్యతలు సమర్ధంగా నిర్వర్తించాలి

ప్రజాశక్తి-కాకినాడ

ప్రభుత్వం ఇటీవల చేపట్టిన సాధారణ బదిలీల్లో కాకినాడ జిల్లాకు నియమితులైన అధికారులు తమ శాఖలకు నిర్దేశించిన లక్ష్యాల మేరకు సమర్ధవంతంగా బాధ్యతలు నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికాశుక్లా అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పలువురు జిల్లా అధికారులు కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఇన్‌ఛార్జి డిఆర్‌ఒలను కలిశారు. జిల్లా కలెక్టర్‌ను కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ జె.వెంకటరావు, జెడ్‌పి సిఇఒ ఎ.శ్రీరామ చంద్రమూర్తి, కుడా విసి పి.కృష్ణమూర్తి కెఎస్‌జెడ్ డిప్యూటీ కలెక్టర్ కెవి.రామకృష్ణ కలిశారు.

హెల్మెట్, సీట్ బెల్టు లేకుంటే ఫైన్

ప్రజాశక్తి-కాకినాడ

రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా శనివారం నుంచి హెల్మెట్, సీటు బెల్టు ధరించకుండా వాహనాలు నడిపేవారికి రూ.వెయ్యి అపరాధ రుసుం విధిస్తామని జిల్లా ఉప రవాణా కమిషనర్ ఎ.మోహన్ తెలిపారు. ప్రత్యేక దాడులు నిర్వహించి కేసులు నమోదు చేస్తామని చెప్పారు.

4న గ్రూప్స్ పరీక్షలపై అవగాహన

ప్రజాశక్తి-పెదపూడి

ఈ నెల 4న కాకినాడ అంబేద్కర్ భవన్‌లో గ్రూప్స్, డిఎస్‌సి పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు ఉచిత అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు యుటిఎఫ్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వంపన సత్యనారాయణ, గీసాల నాగేంద్ర ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. యుటిఎఫ్, జెవివి, ఎస్‌ఎఫ్‌ఐ, డివైఎఫ్‌ఐ ఆధ్వర్యాన నిర్వహిస్తున్న ఈ సదస్సులో పోటీ పరీక్షల కోచింగ్ నిపుణుడు, ఎంఎల్‌సి కెఎస్.లక్ష్మణరావు ఆధ్వర్యాన ఎంఇఒ ఇళ్ళ వెంకటేశ్వరరావు, అవగాహన కల్పిస్తారని తెలిపారు.

మాజీ కోఆప్షన్ సభ్యుడు మృతి

ప్రజాశక్తి-రౌతులపూడి

రౌతులపూడి చెందిన మాజీ మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు, మాజీ ఎంపిపి పులి మేరీ సుజాత తండ్రి కంచర్ల ఆనందరావు (85) గురువారం రాత్రి మృతి చెందారు. ఆయన మృతి పట్ల డిసిసిబి డైరెక్టర్ పులి మధు, పలువురు సంతాపం వ్యక్తం చేశారు.

మదీనా వలీ సేవలు మరువలేని

ప్రజాశక్తి-పెద్దాపురం

గండేపల్లి మండలం తాళ్లూరు మాజీ ఎంపిటిసి షేక్ మదీనా వలీ సేవలు మరువలేనివని పలువురు అన్నారు. స్థానిక జుమ్మా మసీదులో శుక్రవారం ఆయన సంతాప సభలో దర్గా కమిటీ అధ్యక్షుడు లాయక్ అలీ మాట్లాడారు. 50 ఏళ్లుగా దర్గా కమిటీ సభ్యులుగా మదీనా వలీ అందించిన సేవలు మరువ లేనివన్నారు. ఆయన మృతికి తీవ్ర సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో నవాబ్ జానీ, ఎస్‌ఎ.రజాక్, ఆశిక్, బాబూలాల్ తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్ విద్యార్థి బంధువులకు అప్పగింత

ప్రజాశక్తి -సామర్లకోట రూరల్

ఇంటి మీద బెంగతో తన ఇంటికి వెళ్లిపోవాలని పిఠాపురం ఎస్‌సి వెల్ఫేర్ హాస్టల్ 9వ తరగతి విద్యార్థి చక్కా జయరామ్ (బ్రెయిన్) దారి తప్పిపోగా రైల్వే పోలీసులు బంధువులకు అప్పగించారు. గురువారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో జయరామ్ ఇంటికి వెళ్లాలన్న ఉద్దేశంతో హాస్టల్ నుండి పారిపోయి విజయవాడ ట్రైన్ ఎక్కి వెళ్ళిపోయాడు. రైలులో టికెట్ కలెక్టర్‌కు అనుమానం వచ్చింది. ఆయన సామర్లకోట రైల్వే పోలీసులకు సమాచారం ఇచ్చారు. విద్యార్థిని సామర్లకోటలో దింపి రైల్వే పోలీసులు క్షేమంగా హాస్టల్ సిబ్బంది తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చి అప్పగించారు.

సమస్యలపై మిడ్డే మీల్స్ కార్మికుల ధర్నా

ప్రజాశక్తి - పెద్దాపురం

మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని, మెనూ ఛార్జీలు పెంచాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక రామారావు పేట లోని మండల విద్యాశాఖ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ జిల్లా నాయకులు కరక సుబ్బలక్ష్మి మాట్లాడుతూ గత ఎన్నికల ముందు మధ్యాహ్న భోజన కార్మికులకు నెలకు రూ.10 వేలు వేతనం ఇస్తానని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి హామీ ఇచ్చారన్నారు. ఈనాటికీ దీన్ని అమలు చేయలేదన్నారు. కార్మికులకు అవసరమైన ఇన్సూరెన్స్ కూడా ఇవ్వటం లేదన్నారు. రాజకీయ వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. వేతనాల పెంపుదల, మెనూ ఛార్జీలు పెంపుదల ప్రధాన డిమాండ్లుగా ఈ నెల 5న కాకినాడ డిఇఒ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తామన్నారు. ఈ ధర్నాలో మధ్యాహ్న భోజన కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో

ధర్నా చేస్తున్న మిడ్ డే మీల్స్ వర్కర్స్

సిఐటియు నాయకులు డి.క్రాంతి కుమార్, మిడ్డే మీల్స్ వర్కర్స్ యూనియన్ నాయకులు నాగమణి, మేడిశెట్టి వెంకట కుమారి, ఎస్.రాజ్యలక్ష్మి, దుర్గ, పార్వతి, మంగామణి, శేషారత్నం, యేసురత్నం, అప్పయ్యమ్మ, గాడి సత్యవతి పాల్గొన్నారు.

టిడిపిలోకి 500 మంది వైసిపి నేతలు

ప్రజాశక్తి-గండేపల్లి

ఉప్పలపాడులో వైసిపికి చెందిన సర్పంచ్ అడబాల రామాంజనేయులు, ఉప సర్పంచ్ రాయుడు జ్యోతి ఆధ్వర్యాన శుక్రవారం 500 మంది టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ సమక్షంలో ఆ పార్టీలో చేరారు. వీరందరికీ నెహ్రూ పార్టీ కండువాలలు వేసి స్వాగతం పలికారు. తొలుత జ్యోతుల నెహ్రూకు భారీ ఊరేగింపుగా నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. టిడిపి జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ సర్పంచ్ అడబాల రామాంజనేయులు పార్టీలో చేరడం పార్టీ గెలుపునకు నాంది అన్నారు. వైసిపి హయాంలో పంచాయతీ వ్యవస్థలను నిర్వీర్యం చేసి గ్రామ స్వరాజ్యానికి తూట్లు పొడిచారన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు ధారా వెంకటరమణ, జక్కంపూడి వెంకన్న, మేడు బోయిన అమ్మాజీ, మామిడాల పెద్దకాపు, కోర్పు లచ్చయ్య దొర, ఎస్‌విఎస్.అప్పలరాజు, పోతుల మోహనరావు, మారిశెట్టి భద్రం, అడబాల భాస్కరరావు, కందుల చిట్టిబాబు, కొత్త

జ్యోతుల నెహ్రూ సమక్షంలో టిడిపిలో చేరిన నాయకులు

కొండబాబు, కోర్పు సాయి తేజ, అడబాల వెంకటేశ్వరరావు, జీను మణిబాబు, కందుల బాబ్జి, తమటం వీరభద్రరావు రావు, చావ నరసింహమూర్తి, అవసరాల బాలసుబ్రహ్మణ్యం, సుంకవిల్లి రాజు, బొల్లం రెడ్డి రామకృష్ణ, జోస్యుల రాంబాబు, దాపర్తి సీతారామయ్య, కుంచె రామకృష్ణ, యర్రంశెట్టి బాబ్జి, ముసిరెడ్డి నాగేశ్వరరావు, పైడిపాల సూరిబాబు, చాగంటి వీర వెంకట సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ఎలుకల నిర్మూలన మందు పంపిణీ

జిల్లాలోని పలుచోట్ల రైతుకలు వ్యవసాయాధికారులు ఎలుకల నిర్మూనకు బ్రోమోడయోలిన్ మందును ఉచితంగా పంపిణీ చేశారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

కాజులూరు సామూహిక చర్యలతోనే ఎలుకల నివారణ సాధ్యమవుతుందని మండల వ్యవసాయ అధికారి వి.అశోక్ అన్నారు. శుక్రవారం మండలంలోని 23 రైతు భరోసా కేంద్రాల్లో బ్రోమో డయోలిన్ మందును రైతులకు ఉచితంగా పంపిణీ చేశారు. అశోక్ మాట్లాడుతూ మండల పరిధిలో 19 వేల ఎకరాల్లో వరి సాగు చేస్తున్నారని, వారికి 84 కేజీల ఎలుకల మందును సరఫరా చేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సురేష్, ప్రసన్న, అనివిళ్ల ప్రకాష్, దుర్గాప్రసాద్, ప్రసాద్, శిరీష పాల్గొన్నారు. **ఏలేశ్వరం** ఎలుకల నివారణ సామూహికంగానే సాధ్యమవుతుందని మండల వ్యవసాయ అధికారి బి.జ్యోతి అన్నారు. మండలంలోని సి.రాయవరంలో రైతులకు ప్రయోగాత్మకంగా ఎలుకల మందును వినియోగించి చూపించారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయాధికారి డి.దివ్య, రైతులు కోరాడ అప్పలస్వామి, పెద్దిరెడ్డి భద్రం, మజ్జి శ్రీను, సతివాడ వెంకన్న సిబ్బంది ఉన్నారు. **పెద్దాపురం** ఎలుకల నిర్మూలన ద్వారా పంటను రక్షించుకునేందుకు వీలు కలుగుతుందని ఇన్‌ఛార్జి జిల్లా వ్యవసాయ అధికారి పివిఎస్‌సి.హరి అన్నారు. కాండ్రకోట గ్రామంలో ఎలుకల నిర్మూలనపై రైతులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ఎలుకల నివారణకు ఉపయోగించే బ్రోమోడయలిన్ మందును రైతులకు పూర్తి రాయితీపై అందజేస్తున్నట్టు తెలిపారు. ఈ మందు కలిపేటప్పుడు రైతులు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎడిఎ దైవ కుమార్, మండల వ్యవసాయ అధికారి కె.సంజయ్ కుమార్, జెడ్‌పిటిసి గవరసాన సూరిబాబు, పల్లా గంగారావు, గవరసాన రాజశేఖర్, బావిశెట్టి బుల్లయ్య పాల్గొన్నారు.

మహిళల అభ్యున్నతే జగనన్న ధ్యేయం

ప్రజాశక్తి-తాళ్లరేవు

మహిళా అభ్యున్నతే జగనన్న ధ్యేయమని ముమ్మిడివరం ఎంఎల్‌ఎ పొన్నాడ సతీష్ కుమార్ అన్నారు. నాలుగో విడత ఆసరా పంపిణీలో భాగంగా పోలేకుర్రు పంచాయతీ సుంకటరేవులో ఎంపిపి రాయుడు సునీత గంగాధర్ అధ్యక్షతన నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. ప్రతి ప్రభుత్వ పథకంలో మహిళలకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అత్యధిక ప్రాధాన్యం ఇచ్చారన్నారు. ఈ సందర్భంగా మండలంలోని 1477 మహిళా సంఘాల 14,770 మంది లబ్ధిదారులకు రూ.10.75 కోట్ల చెక్కును అందజేశారు. అందరికీ మేలు చేసిన సిఎం జగన్మోహన్ రెడ్డికి రాబోయే ఎన్నికల్లో ప్రజలందరూ అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ కుడుపూడి శివన్నారాయణ, జెడ్‌పిటిసి దొమ్మేటి సామ్యూల్ సాగర్, వైసిపి మండల అధ్యక్ష కార్యదర్శులు కాదా గోవింద కుమార్, రాయుడు గంగాధర్, ధూళిపూడి నాగేంద్రప్రసాద్,

మహిళలకు చెక్కును అందిస్తున్న ఎంఎల్ఎ పొన్నాడ

కొపనాతి లలిత, నాగరాజు, స్థానిక సర్పంచ్ వెంటపల్లి నూకరాజు, ఎంపిటిసి బల్ల సంధ్యారాణి, దున్నా జనార్ధన రావు, రేవు మల్లీశ్వరి, పోతుల రత్నకుమారి, కాశి లక్ష్మణస్వామి, నియోజకవర్గ స్థాయి ప్రజాప్రతినిధులు, ఎపిఎం సన్యాసిరావు పాల్గొన్నారు.

సిఎం జగన్ సభకు జనసమీకరణ

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్, సామర్లకోట రూరల్

పశ్చిమ గోదావరి జిల్లాలోని దెందులూరు వద్ద నేడు జరిగే సిద్ధం సభకు వైసిపి నేతలు సిద్ధమవుతున్నారు. శుక్రవారం రాత్రి మండల పరిషత్ కార్యాలయం వద్ద వైసిపి జగ్గంపేట నియోజకవర్గ ఇంచార్జి తోట నరసింహం, వైసిపి నేతలు ఒమ్మి రఘురామ్, తోట రాంజీ తదితర నాయకులు పాల్గొన్నారు. సామర్లకోట రూరల్ వైసిపి కార్యాలయంలో వైసిపి పెద్దాపురం ఇన్‌ఛార్జి దవులూరి దొరబాబు మాట్లాడారు. సిఎం సభకు వంద బస్సులు, మరిన్ని కారులతో భారీ సంఖ్యలో తరలి వెళుతున్నట్టు తెలిపారు. ఈ సభ అనంతరం నియోజకవర్గంలో ప్రజలను స్వయంగా కలిసి ప్రభుత్వ ప్రణాళికలు వివరించ నున్నట్టు దొరబాబు చెప్పారు. ఈ సమావేశంలో ఎంపిపి బొబ్బరాడ సత్తిబాబు, సామర్లకోట మున్సిపల్ వైస్ చైర్మన్లు ఊబా జాన్ మోజేస్, గోకిన సునేత్ర దేవి, పెద్దాపురం వైస్ చైర్మన్ నెక్కంటి సాయి ప్రసాద్, మాజీ జెడ్‌పిటిసి బంగారు కృష్ణ, రాష్ట్ర నాయకులు ఆవాల లక్ష్మీనారాయణ, వైసిపి మండల అధ్యక్షుడు తాటికొండ అచ్చిరాజు పాల్గొన్నారు.

నెలాఖరులోపు భూములు అప్పగిస్తాం

ప్రజాశక్తి - తాళ్లరేవు

కోరంగిలోని అసైన్డ్ ల్యాండ్ 59 ఎకరాల సెల్వరాజ్ భూములు ఈ నెలాఖరులోపు లబ్ధిదారులకు అందజేస్తామని ఎంఎల్‌ఎ సతీష్ కుమార్ తెలిపారు. స్థానిక తహశీల్దారుకార్యాలయంలో ఆయన అసైన్డ్ లబ్ధిదారులతో మాట్లాడారు. గాడిమొగలో ఎస్‌సి కార్పొరేషన్, డిఆర్‌డిఎ ద్వారా సాగు చేసుకుంటున్న లబ్ధిదారులకు భూ పట్టాలు అప్పగిస్తామని ఎంఎల్‌ఎ తెలిపారు. కోరంగిలోని అసైన్డ్ భూములకు సంబంధించి 2008 నుంచి సిపిఎం ఆధ్వర్యంలో పలు పోరాటాలు చేసిన విషయం విదితమే.

రెండు కుటుంబాలకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి -కరప

కరప గ్రామానికి చెందిన రెండు కుటుంబాల వారికి వైద్య చికిత్స నిమిత్తం రిటైర్డ్ డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ వి.శ్రీనివాసు శుక్రవారం రూ.16,000 ఆర్థిక సహాయం అందజేశారు. గ్రామానికి చెందిన బుద్దాల సత్యానారాయణ దీర్ఘ కాలిక వ్యాధితో బాధపడుతుండగా మందుల నిమిత్తం రూ.6000, ఉప్పలపాటి అనుసూయ కాలు ఆపరేషన్ నిమిత్తం రూ.10 వేలు అందించారు. కుటుంబ సభ్యుల తరుపున దాత శ్రీనివాస్, పోలిశెట్టి తాతీలుకు కృతజ్ఞతలు తెలియజేసారు.

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పరిశీలన

ప్రజాశక్తి-గండేపల్లి

రాబోవు అసెంబ్లీ ఎన్నికల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు ఇవ్వరాదని జగ్గంపేట సిఐ ఎస్.లక్ష్మణరావు, గండేపల్లి ఎస్‌ఐ రామకృష్ణ అన్నారు. దీనిలో భాగంగా శుక్రవారం గండేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో తాళ్లూరు, మల్లేపల్లి గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను పరిశీలించి సంబంధిత గ్రామ పెద్దలు, సంబంధిత పార్టీ కార్యకర్తలకు రాబోవు ఎలక్షన్స్ సంబంధించి తగు సూచనలు సలహాలు ఇచ్చారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని ఎలక్షన్ అంతా ప్రశాంత వాతావరణంలో జరగాలని అవగాహన సదస్సు కల్పించారు.

మార్కెట్ యార్డ్ చెక్ పోస్ట్ ప్రారంభం

ప్రజాశక్తి -కరప

వ్యవసాయ మార్కెట్ యార్డ్ నూతన చెక్ పోస్ట్‌ను శుక్రవారం మార్కెట్ యార్డ్ చైర్మన్ కర్నాసుల సీతారామాంజనేయులు ప్రారంభించారు. ఆయన వెంట జెడ్‌పిటిసి యాళ్ల సుబ్బా రావు, ఎంపిపి పెంకే శ్రీలక్ష్మి సత్తిబాబు ఉన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల ప్రెసిడెంట్ చింత ఈశ్వరరావు, సర్పంచులు, ఎంపీటీసీలు, మార్కెటింగ్ యార్డ్ సెక్రటరీ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

5 నుంచి పెన్షనర్ల రిలే దీక్షలు

ప్రజాశక్తి-కాకినాడ

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని ఎపిఆర్‌పిఎ ఆధ్వర్యంలో ఈ నెల 5వ తేదీ నుంచి నిరాహార దీక్షలు చేస్తున్నట్లు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సత్తిరాజు తెలిపారు. శుక్రవారం యుటిఎఫ్ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో 75 లక్షల మంది ఇపిఎఫ్ పెన్షనర్లు, రాష్ట్రంలో నాలుగున్నర లక్షల మంది పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 5వ తేదీ నుండి 9వ తేదీ వరకు స్థానిక ఎపిఎఫ్ఒ కార్యాలయం ఎదురుగా రిలే నిరాహార దీక్షలు నిర్వహిస్తామన్నారు. 35 లక్షల మందికి కనీస పెన్షన్ రూ.వెయ్యి కూడా పొందలేని పరిస్థితి ఉందని తెలిపారు. ఈ సమావేశంలో సిహెచ్.సత్యనారాయణ రాజు, రాందాస్, ఎస్.సత్యనారాయణ, ఎంవి.రాఘవులు, వీరభద్రరావు, మోహన మురళి, బాబూరావు, విశ్వనాథ్, జోగా అప్పారావు, సత్యనారాయణ, పివి.రమణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ కార్డులు త్వరగా పంపిణీ చేయాలి

ప్రజాశక్తి-కోటనందూరు

ఆరోగ్యశ్రీ కార్డులను ప్రజలకు త్వరగా పంపిణీ చేయాలని తుని మున్సిపల్ కమిషనర్ ఎ.వెంకటరావు ఆదేశించారు. శుక్రవారం తుని పట్టణంలో 30 వార్డులోని సచివాలయ సిబ్బందితో తుని మున్సిపాలిటీ కార్యాలయంలో కమిషనర్ అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరోగ్యశ్రీ కార్డు నగదును రూ.25 లక్షలకు పెంచుతూ వైద్యాన్ని ఉచితంగా అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఉందని చెప్పారు. ఆరోగ్యశ్రీ హెల్త్ కార్డులు ప్రజలకు త్వరితగతిన అందించాలని ఆదేశాల జారీ చేశారు. పారిశుధ్య పరిరక్షణకు ప్రజల నుంచి వచ్చిన సమస్యలను తక్షణమే పరిష్కార దిశగా ఉన్నతాధికారులకు నివేదికను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.

మెగా డిఎస్‌సి కోసం రాస్తారోకో

తాళ్లరేవు : 25 వేల ఉద్యోగాలతో మెగా డిఎస్‌సి అని చెప్పి ఐదేళ్ల ఊరించి చివరకు ఎన్నికల సమయంలో 6,100 ఉద్యోగాలతో డిఎస్‌సి వేయడం సిగ్గుచేటని టిడిపి నాయకులు దుయ్యబట్టారు. జాతీయ రహదారిపై శుక్రవారం రాస్తారోకో చేశారు. తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ధూళిపుడి బాబీ మాట్లాడారు. జక్కల అఖిల్, పి.రామలక్ష్మి, ఎన్.మూర్తి, దుర్గా ప్రసాద్, అన్వేష్, గంగ సూర్యనారాయణ, వాడ్రేవు వీరబాబు, టి.లక్ష్మణరావు, వి.శ్రీనివాసరావు, రేలంగి శ్రీకాంత్, యం.వెంకటేశ్వర రావు, వినోద్, చక్రవర్తి, మౌళి, తాతాజీ, జె.ప్రసాద్, భైరవమూర్తి, సీతారామరాజు, జి.గోపి, వస్కా రెడ్డి, దొరబాబు పాల్గొన్నారు.

పథకాలతోనే వైసిపి విజయం

కాజులూరు : సంక్షేమ పథకాలతోనే వైసిపి మళ్లీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్ చంద్రబోస్ అన్నారు. శుక్రవారం తర్లంపూడి, తిప్పరాజుపాలెంలో పిల్లి సూర్యప్రకాష్‌తో కలిసి పర్యటించారు. ఎంపిపి మాత భారతి మురళి, వైస్ ఎంపిపి పెదిరెడ్డి వెంకట రమణ, తర్లంపూడి సర్పంచ్ నరాల బాలరాజు, పెంకే వెంకటరమణ, సువారి గోవింద్, తిరుపతిరావు, మహేష్, రాజేష్, శివ, సతీష్, దండంగి చిన్నారావు, వంగ రంగా, పిల్లి నాగరాజు, కట్టా రామ్ శేఖర్, పాలిక వీరబాబు పాల్గొన్నారు.

15లోగా ఈ పంట నమోదు

సామర్లకోట రూరల్ : దాళ్వా సీజన్‌లో రైతులు ఈ నెల 15వ తేదీ లోపు ఈ పంట నమోదు, ఇకెవైసిలు పూర్తి చేసుకోవాలని కాకినాడ వ్యవసాయ శాఖ ఎడిఎ జివి.పద్మశ్రీ పిలుపునిచ్చారు. సామర్లకోట మండలం చంద్రంపాలెంలో మండల వ్యవసాయ అధికారి ఇమ్మిడిశెట్టి సత్య అధ్యక్షతన సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమంపై రైతులకు శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎడిఎ జివి.పద్మశ్రీ మాట్లాడారు.

బాస్కెట్ బాల్ జాతీయ పోటీలకు సాయి

పెదపూడి : జి.మామిడాడకు చెందిన బి.దేవేంద్ర సాయి ఫిబ్రవరి 4 నుంచి 11 వరకు ఒడిషా భువనేశ్వర్‌లో జరిగే 73వ జాతీయ స్థాయి జూనియర్స్ పోటీల్లో పాల్గొనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలుర జట్టుకు ఎంపికైనట్టు మామిడాడ బాస్కెట్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి సిహెచ్‌వి.కృష్ణారెడ్డి తెలిపారు. నూజివీడులో జరిగిన 8వ అంతర్ జిల్లాల రాష్ట్రస్థాయి పోటీల్లో అద్భుతమైన ఆటతో రాణించి జనవరి 18 నుంచి ఫిబ్రవరి 2 పిఠాపురంలో నిర్వహించిన జాతీయ కోచింగ్ క్యాంపునకు ఎంపికై శిక్షణా శిబిరంలో ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించాడని తెలిపారు. దేవేంద్ర సాయిని మామిడాడ బాస్కెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు జి.గౌరి శంకర్ రెడ్డి, గ్రామ వ్యాయామ ఉపాధ్యాయులు, సీనియర్ బాస్కెట్ బాల్ క్రీడాకారులు అభినందనలు తెలిపారు.

సాల్ట్ భూములపై కలెక్టర్‌కు ఫిర్యాదు

తాళ్లరేవు : చొల్లంగి గ్రామంలో ముమ్మిడివరం నియోజకవర్గానికి సంబంధించిన సుమారు 4.24 ఎకరాల ప్రభుత్వం భూమిని ఇళ్ల స్థలాల కోసం కాకినాడ రూరల్ మండలానికి కేటాయించడాన్ని వ్యతిరేకిస్తూ జిల్లా కలెక్టర్‌కు టిడిపి, జనసేన నాయకులు ఫిర్యాదు చేశారు. అంతకుముందు చొల్లంగి గ్రామ ప్రజలు తలపెట్టిన రిలే నిరాహార దీక్షలో రాష్ట్ర జనసేన పార్టీ పిఎసి సభ్యులు, ముమ్మిడివరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి పితాని బాలకృష్ణ, టిడిపి రాష్ట్ర కార్యదర్శి దాట్ల సుబ్బరాజు మాట్లాడారు. చొల్లంగి సాల్ట్ భూములను చొల్లంగి గ్రామ లబ్ధిదారులకు కేటాయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అత్తిలి బాబూరావు, పుణ్యమంతుల సూరిబాబు, సుంకర రామచంద్రరావు, దూడల స్వామి, గుద్దటి విజయ్, కట్టా త్రిమూర్తులు, కనకాల పెదబాబు, మందపాటి సత్యనారాయణ రాజు, సూరంపూడి కుమార్, వెలుగుబంట్ల సూరిబాబు, చొల్లంగి గ్రామస్తులు పాల్గొన్నారు.

యానాం వార్తలు

ధర్నాలో ప్రసంగిస్తున్న మల్లాడి కృష్ణారావు

ఒఎన్‌జిసి ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలి

ప్రజాశక్తి - యానాం

యానాం నియోజకవర్గంలోని 13 గ్రామాల మత్స్యకారులకు ఒఎన్జిసి సంస్థ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు అన్నారు. శుక్రవారం స్థానిక గిరియంపేట గ్రాంట్ రోడ్‌లో ఒఎన్‌జిసి గేట్ వద్ద మత్స్యకారుల మహా ధర్నానులో ఆయన మాట్లాడారు. పుదుచ్చేరి ప్రభుత్వం ఇచ్చిన నివేదిక ఆధారంగా 5,462 మంది లబ్ధిదారులకు ప్రతి ఒక మత్స్యకారుడికి రూ.11,500 జమ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. 24 నెలలుగా నష్టపరిహారం చెల్లించకుండా కథలు చెప్తున్నారని, లబ్ధిదారులకు వెంటనే పరిహారం అందజేయాలన్నారు. గుజరాత్ స్టేట్ పెట్రోలియం కార్పొరేషన్ కంపెనీని ఆయిల్ అండ్ నాచురల్ గ్యాస్ కార్పొరేషన్ కంపెనీలో విలీనం జరిగిన తరువాత జిఎస్‌పిసి ప్రజలకు ఇచ్చిన వాగ్దానం నిలబెట్టుకోవలసిన భాధ్యత ఒఎన్‌జిసిపై ఉందని కానీ కంపెనీ నష్టాలలో ఉందని కుంటిసాకులు చెప్పి తప్పించుకునేందుకు ఒఎన్‌జిసి ప్రయత్నం చేయడం దుర్మార్గమన్నారు. గతంలో తాను చేసిన పోరాటం వల్లనే ఆయిల్ కంపెనీలు దిగివచ్చి పరిహారం ఇచ్చేందుకు హామీ ఇచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ఆయా గ్రామాల మత్స్యకారులు పాల్గొన్నారు.

పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సమావేశంలో పాల్గొన్న ఎంఎల్ఎ అశోక్

పిఎసి సమావేశంలో ఎంఎల్ఎ అశోక్

ప్రజాశక్తి - యానాం

పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సమావేశంలో శుక్రవారం జరిగిన ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ పాల్గొని మాట్లాడారు. యానాం నియోజకవర్గ పరిధిలోని దొమ్మేటిపేట ఇండస్ట్రియల్ కాలనీలో పాత ఇనుమును కరిగించే కనకదుర్గా ఐరెన్ కాస్టింగ్ ఫ్యాక్టరీ యాజమాన్యం విద్యుత్ వాడకంలో అక్రమాలకు పాల్పడటంతో ప్రభుత్వానికి సుమారు రూ.25 కోట్ల నుంచి రూ.30 కోట్ల వరకు నష్టం వాటిల్లిందని ఎంఎల్ఎ అశోక్ పేర్కొన్నారు. యానాంలో జరిగిన ప్రజాపనులకు సంబంధించి ఆడిట్ జరిగిందని, దానిలో భాగంగా కనకదుర్గా ఐరెన్ కాస్టింగ్స్ ఫ్యాక్టరీ చేసిన విద్యుత్ అక్రమాల వల్ల ప్రభుత్వానికి కోట్లలో నష్టం వాటిల్లిందని తెలిపారు. ప్రస్తుతం దానిని మూసివేసినప్పటికీ అప్పటికే ఆ సంస్థ రూ.కోట్లాది మేర విద్యుత్‌ను అక్రమమార్గంలో వినియోగించిందన్నారు. సంబంధిత సంస్థపై కేసు నమోదు చేసినప్పటికి ఆ సంస్థ కోర్టు నుంచి స్టే తెచ్చుకోవడం వల్ల వారిపై ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆడిట్ అధికారులు తెలిపారన్నారు. ఈ కంపెనీయే కాకుండా మరో రెండు కంపెనీలు సైతం ఇదే పరిస్థితిల్లో ఉన్నాయన్నారు.

ఉపాధ్యాయ సంఘం కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి - యానాం

యానాం యునైటెడ్ టీచర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక శుక్రవారం ఏకగ్రీవంగా జరిగింది. గౌరవాధ్యక్షునిగా తోట వెంకన్న, అధ్యక్షునిగా కారుమూరి పవన్, ఉపాధ్యక్షునిగా బొంతు సత్యశ్రీనివాస్, ఎండీ హబీబున్నీసా, ప్రధాన కార్యదర్శిగా దాసరి కల్యాణ్ బాబు, కార్యదర్శిగా ఎన్‌విఎస్ రత్ననాయుడు, కోశాధికారిగా హెచ్ఎమ్మెస్ సుబ్రహ్మణ్యం, పువ్వల జయపాల్, అరదాడి విజయలక్ష్మి, పితాని రామచంద్రరావు, కాలాడి గౌరీశంకర్, సాజిదా భాను, గీదా వివి.సత్యనారాయణ, బిహెచ్.ఫణిభాను, పాము నూకాంబరం, కనకాల భద్రం, మెండా శ్రీలక్ష్మి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆర్‌ఎఒ మునిస్వామిని, విద్యాశాఖ అధికారి పంపన లక్ష్మణ ప్రవీణ్‌ను కలిసి ఘనంగా సత్కరించారు.

ఏలేశ్వరం మున్సిపల్ కమిషనర్‌గా శివప్రసాద్

ప్రజాశక్తి-ఏలేశ్వరం

ఏలేశ్వరం నగర పంచాయతీ నూతన కమిషనర్‌గా కె.శివప్రసాద్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం ఆయన విశాఖపట్నం జోనల్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తూ బదిలీపై ఏలేశ్వరం వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో పారిశుధ్యం, మంచినీటి సరఫరా సక్రమంగా అమలయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు.

ఇంటి దస్తావేజు పడిపోయినది

విశాఖపట్నం జిల్లా, పాండురంగపురంలో నివసిస్తున్న లేటు కోరా భాస్కరరావు గారి భార్య కోరా సత్యవతి అనే నాకు కాకినాడ జిల్లా, సామర్లకోట మండలం, సామర్లకోట గోలివారి వీధి, డోర్ నెంబర్ 9-2-13/1 ఇంటికి చెందిన ఒరిజినల్ డాక్యుమెంట్ నెంబర్: 21/1959, ది. 5-9-2023వ తేదీన సామర్లకోటలో మా ఇంటి నుండి జిరాక్స్ కోసం వెళుతుండగా మునిసిపల్ ఆఫీస్ సమీపంలో మార్గం మధ్యలో పడిపోయినది. దొరికినవారు ఈక్రింది అడ్రస్‌కు అందజేయగలరు.

కోరా సత్యవతి
W/o. భాస్కరరావు (లేటు)
C/o. కోరా సుబ్బారావు, డోర్ నెం. 9-2-13/1
గోలివారి వీధి, సామర్లకోట
కాకినాడ జిల్లా, సెల్: 7416691970

NOTICE

IN THE COURT OF THE II ADDITIONAL SENIOR CIVIL JUDGE COURT : KAKINADA
I.A. 84/2023 in F.D.P. 330/2013 in O.S. 512/1993

Between :
MUMMIDI GANESH,
S/o. Nageswara Rao,
Aged 62 Years, Business,
Satya Prasanna Nagar, Kakinada.
...Petitioner / 3rd Respondent (2nd Plaintiff)
and
MUMMIDI ASHIK, S/o. Dharmayya,
Aged 33 Years, Student,
D.No. 2-46-26/269, Srividya Colony,
Kakinada (1st Petitioner) and Others
...Respondents

To,
B. Venkataramana,
S/o. Byra Satyavathi,
Aged 55 Years, D.No. 22-3-5,
Deepalavari Street, Kakinada.
(Respondent No. 31)

That as per the orders of the Hon'ble Court notice is hereby published that you shall appear before the Hon'ble Court on **29-02-2024** either in person or through your Advocate at **10-30 am on 29-02-2024** before the Hon'ble Court, If you fail to appear the matter will be heard and decided by the Hon'ble Court.

BATCHU RAJESH
ADVOCATE
Kakinada. #25-6-37/A, Ganjamvari Street,
Dt:02-2-2024 KAKINADA. Cell: 9848945055

In the Court of the A.D.J.F.M. Judge, Peddapuram
O.S. 3/2024

Between:
Uppalapalli Naga Trindha Rao @ Trinadh, S/o. Ramachandra Rao, aged 42 years, Hindu, Cultivation, Door No. 9-34, Narayanapuram, Vadisaleru Village, Rangampeta Mandal, Peddapuram J.C.J., East Godavari District, Aadhra No. 714039875751.
...Plaintiff/ Petitioner
AND
1. Uppalapalli Ramachandra Rao, S/o. Appa Rao, aged 67 years, Cultivation, Hindu, Door No. 9-34, Ramalayam Opposite Street, Vadisaleru Village, Rangampeta Mandal, Peddapuram J.C.J., East Godavari District, Aadhar No. 251231070677.
2. Uppalapalli Srinivasa Rao, S/o. Ramachandra Rao, Hindu, Door No. 6-342, Near Co-Operative Bank, Rangampeta, Rangampeta Mandal.

పైన తెలిపిన నెంబరు O.S. 3/2024 కేసు పెద్దాపురం A.D.J.F.M. Court లో ఫైల్ చేయడం అయినది. దీనిపై ఏవిధమైన అభ్యంతరములు గాని, ఆక్షేపణలు ఉన్న ఎడల **ది. 06-2-2024వ తేదీన ఉదయం 10.30 ని॥లకు** పైన తెలిపిన కోర్టులో స్వయంగా హాజరు కాగలవారు అని కోరుచున్నాము.

S.A.L.SARASWATHI
Advocate, Peddapuram

జర్నలిజం పట్ల ఆసక్తి, సామాజికస్పృహ ఉన్నాయా?
మీరు విన్నదీ కన్నదీ పది మందితో పంచుకుందామనుకుంటున్నారా?
ప్రజాశక్తి
అయితే దరఖాస్తు పంపండి
దినపత్రికలో పనిచేసేందుకు
క్రింది తెలిపిన కేంద్రాల్లో విలేకర్లు కావలెను
విలేకర్లు కావలెను
◆ రాజమండ్రి సిటీ ◆ రాజమండ్రి కార్పొరేషన్ ◆ రాజమండ్రి క్రైం
◆ కోరుకొండ ◆ రంగంపేట ◆ కాకినాడ కార్పొరేషన్ ◆ కాకినాడ క్రైం
◆ కాకినాడ భానుగుడి ◆ పెద్దాపురం రూరల్ ◆ తుని ◆ తుని రూరల్
◆ తొండంగి ◆ ప్రత్తిపాడు ◆ గొల్లప్రోలు ◆ పి.గన్నవరం ◆ అల్లవరం
◆ రాయవరం ◆ కె.గంగవరం ◆ మలికిపురం ◆ సఖినేటిపల్లి ◆ అనపర్తి
◆ నిడదవోలు రూరల్
విలేకర్లకు అర్హత
ఇంటర్ ఉత్తీర్ణత, జర్నలిజం పట్ల ఆసక్తి, సమస్యల పట్ల అవగాహన
ఆసక్తి గలవారు పూర్తి వివరాలతో బయోడేటాను మెయిల్ చేయాలి
prajagodavari@gmail.com
ఇంటర్వ్యూ తేదీ 4.2.2024
సంప్రదించాల్సిన నెంబర్లు 92918 01804, 94900 99169